తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి | పెద్దపల్లి | జగిత్యాల

గురువారం 12 మార్చి 2026 | పేజీలు : 8




Follow :

# ఆ తరం వెళ్ళిపోతోంది



**ముస్తాబాద్ మార్చి 11 (జనంసాక్షి)**
ఒక్కొక్కరుగా మనకు శాశ్వత వీడ్కోలు పలుకుతూ ఒక తరం కనుమరుగవుతోంది. అన్నం తినేముందు ఇతరుల ఆకలిని గుర్తించిన తరం. ఇరుకు ఇళ్లల్లో గొప్ప ప్రేమతో బ్రతికిన తరం. బాధ్యతల్నిఎరిగినతరం. నేనుఅనకుండా మనం అంటూ బతికిన తరం. డిగ్రీలులేకున్నా,జీవితాన్ని చదివినతరం. గడియారంలేకున్నా, సమయాన్ని సద్వినియోగం చేసుకున్న తరం. ఇంటర్నెట్ చూడకుండా జ్ఞానాన్ని నింపుకున్న తరం. కాలిక్యులేటర్ లేకున్నా లెక్కలు చేయగలిగిన తరం. మొబైల్ ఫోన్ లు లేకున్నా స్నేహ సంభాషణలకు లోటు లేని తరం. టీవీ లు లేకున్నా వినోదంగా కాలం గడిపిన తరం. జిపిఎస్‌లు లేకున్నా గమ్యం ఖచ్చితంగా చేరగలిగిన తరం.

**సాంకేతికత లేకున్నా సుఖసంతోషాలతో బతికిన తరం**
ఏసిలు, కూలర్లు లేకున్నాఆరుబయట హాయిగా నిద్రించిన తరం. మినరల్ వాటర్ కు బదులు చెరువుబావి నీళ్లు తాగి ఆరోగ్యంగా బతికిన తరం.
పిజ్జాలు, బర్గర్లు కాకుండా పీచు మిఠాయిలు, పేలాలు తిని ఆనందంగా బ్రతికిన తరం. రాత్రిళ్ళు ఇంటి అరుగులపై హాయిగా కబుర్లు చెప్పుకుంటూ ఆనందంగా బ్రతికిన తరం. ఆరో ఏడు వచ్చే వరకు పిల్లల బాల్యాన్ని ఆటపాటలతో నింపిన తరం. ఆ తర్వాత పైసా ఫీజు లేని సర్కారు బడుల్లో తెలుగు మీడియంలో పిల్లలను చదివించి – అటు తెలుగు లోనూ, ఇటు ఇంగ్లీష్ లోనూ పండితులు అయ్యేలా పిల్లలను తీర్చిదిద్దిన తరం. కిలోమీటర్ల దూరాన్ని సైతం అవలీలగా నడవగలిగిన తరం. క్రమశిక్షణ తప్పిన పిల్లవాడికి స్కూల్ లో టీచర్ నాలుగు



## ఓసీపీ-3 ప్రాజెక్టును తనిఖీ చేసిన సీసీఓ బృందం


**యైటింక్లయిన్ కాలనీ మార్చి 11 (జనంసాక్షి):**
సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియా ఓసీపీ-3 ప్రాజెక్టు మొదటి దశ ఎక్స్‌టెన్షన్ మూసివేత కోసం చర్యలు, ఎంత వ్యయం అయినదో దాని గురించి కోల్ కంట్రోలర్స్ ఆర్గనైజషన్, ఒఎస్‌డి ఎ. కృష్ణమోహన్‌రావు అధికారులను అడిగి తెలుసుకున్నారు. బుధవారం ఇస్రో బృందం ప్రాజెక్టు క్వారీలోకి దిగి తనిఖీ నిర్వహించి ఎక్స్‌టెన్షన్ మూసీవేతకు గల వివిధ కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆనంతరం ఒఎస్‌డిని జీఎం బండి వెంకటయ్య, ఎస్ఓటుజీఎం మాలోత్ రాముడు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సంతోష్ కుమార్‌లు సాధారణంగా ఆహ్వానించి శాలువాతో ఆత్మీయ సన్మానం చేసి మొక్కను అందజేశారు. వారి వెంట ఓసీపీ-3 పీఓ ఉదయ్ హరిజన్, ఎస్ఓఎం భరత్ కుమార్, కె.లక్ష్మణ్ రావు సేఫ్టీ ఆఫీసర్, వి. తిరుపతి అడిషనల్ మేనేజర్, జి. వేణుకుమార్ ఏరియా పర్యావరణ అధికారి బి. కర్ణ, డీజీఎం (ఫారేస్ట్) జె. వినోద్ కుమార్ తదితరులు ఉన్నారు.

## నా రెడ్డి మోహన్ రెడ్డి భౌతిక కాయానికి నివాళులర్పించిన షబ్బీర్ అలీ

వార్త లోపలి పేజీలో

## రేచపల్లి ఫారెస్ట్ లో అక్రమ కలప దారులు తగ్గేదెలా?

**జగిత్యాల జిల్లా క్రైమ్ 11 జనంసాక్షి**
జగిత్యాల జిల్లాలోని సారంగాపూర్ మండలం రేచపల్లి పల్లె ప్రకృతి వనం, రంగపేట నుండి రేచుపల్లి మార్గంలో, తదితర ప్రదేశాలు సమీపంలో అక్రమ కలప దారులు యదేచ్ఛగా గొడ్డలి వేటుతో రాంపప్పు వేటుతో టేకు దుంగలను నరికి రోడ్డు ప్రక్కనే ట్రాక్టర్లు ఇతర వాహనాల ద్వారా తరలించుట కొరకై పట్ట పగలే టేకు దుంగలను నరికి వేస్తున్న సంబంధిత ఫారెస్ట్ అధికారులు మాకేం పట్టింపులే అన్నట్లుగా వ్యవహరిస్తున్నట్లు పలు ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల జనం సాక్షి దినపత్రికలో రాంబాబు వేడుతో రప్ప రప్ప శీర్షిక ప్రసాదించిన జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాలు అమలు అయ్యేనా అన్నట్లుగా అభ్యర్థిస్తాయి సిబ్బంది మోకా స్థాయిలో లేకపోవడంతో నేరుగా అక్రమ కలప దారులు తమ పలుకుబడిని వాడి యదేచ్ఛగా పలుచోట్ల వెదురు బొంగులను టేకు చెట్లను నరికి దంపులుగా ఏర్పాటు చేసి రాత్రి వేళల్లో ఫారెస్ట్ నుండి తరలిస్తున్నట్లు సమాచారం. కంచే చేను మేస్తే కాపాడేది ఎవరు అన్నట్లుగా ఫారెస్ట్ అధికారుల తీరు పలు ఆరోపణలకు నిదర్శనమయ్యాయి. గతంలో పలువురు ఫారెస్ట్ అధికారులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు బెదిరింపులు రావడం నేరుగా సంబంధిత అధికారులపై దాడులకు పాల్పడటం వంటి చర్యలు చేపట్టిన మరల యధా విధంగా అట్టి అక్రమ కలప రవాణా కొనసాగిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. అడవి తల్లి పై గొడ్డలి వేటు అన్నట్లుగా పలువురు ఇన్ ఫార్మర్లను పలు స్థావరంలో ఏర్పాటు చేసుకొని రాత్రి వేళల్లో మందు బాటిళ్లు దావతుల పేర్లతో మజ్జిగ చేసుకుని యువతను పెడదారులు తీసుకు వస్తున్నట్లు సమాచారం. నేరుగా అడవి జంతువులను రోడ్డు ప్రక్కనే అమ్ముతున్న మాకేం పట్టింపులే అన్నట్లుగా అధికారుల తీరు విస్మయానికి లోనవుతుంది. వెదురు బొంగులను టేకు దుంగలను రాత్రి వేళల్లో నేరుగా రోడ్డుపై నుండి తరలిస్తున్న గస్తీ చేయవలసిన ఫారెస్ట్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నట్లు సమాచారం. జిల్లా అటవీ శాఖ అధికారి ఆదేశాలను జగిత్యాల రేంజ్ అటవీ శాఖ క్షేత్రాధికారి అమలు అయ్యేనా అన్నట్లుగా ప్రకృతి ప్రియులు, విద్యావేత్తలు, పర్యావరణవేత్తలు, మండల ప్రజలు ఉన్నతాధికారులను కోరుచున్నారు.





## కార్పొరేషన్ కు నిధులు మంజూరు చేయాలని కలెక్టర్ ను కోరిన మేయర్..

**గోదావరిఖని, జనంసాక్షి :**



నగరంలో పారిశుద్ధ్యం , నీటి సరఫరా , వీధి దీపాల సమస్యలను పరిష్కరించడానికి రూ 3.36 కోట్ల నిధులు అత్యవసరంగా మంజూరు చేయాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి జిల్లా కలెక్టర్ ని కోరారు. పెద్దపల్లి లోని ఒక ఫంక్షన్ హాల్ లో బుధవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై జిల్లాల లోని మునిసిపాలిటీల ప్రజా ప్రతినిధులకు నిర్వహించిన ఓరియెంటేషన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న వేసవికాలంలో నీటి కొరత ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టడంలో భాగంగా బోర్ బావుల మరమ్మత్తులు , కొత్త బోర్ బావులు తవ్వడం , లీకేజీలు మరమ్మత్తులు ,విలీన గ్రామాలతో పాటు సరఫరా లేని ప్రాంతాలకు పైప్ లైన్లు వేయడంలాంటి పనులకు ఒక కోటి రూపాయలు , వీధి దీపాల విడి భాగాల కోనుగోలు , కొత్త వీధి దీపాల , కూడళ్లలో మినీ హై మాస్ట్ లైట్లు ఏర్పాటుకు ఒక కోటి ముప్పది ఆరు లక్షల రూపాయలు , పారిశుద్ధ్య వాహనాల మరమ్మత్తులు , బ్లీచింగ్ , సున్నం తదితరాలకు మరో కోటి రూపాయల వరకు ఖర్చవుతాయని అంచనా వేశామని అన్నారు. నగర పాలక సంస్థ ఖజానా లో నిధుల కొరత దృష్ట్యా సి ఎస్ ఆర్ , డి ఎం ఎఫ్ టి లేదా ఇతర అందుబాటులో ఉన్న నిధుల నుండి అత్యవసరంగా రూ 3.36 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని కోరారు. ఈ మేరకు అంచనాలతో కూడిన ప్రతిపాదనలు సమర్పించారు. సమావేశానికి రామగుండం నుండి శాసన సభ్యులు ఎం ఎస్, రాజ్ ఠాకూర్ తో పాటు , డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య , కార్పొరేటర్లు , నగర పాలక సంస్థ అధికారులు హాజరయ్యారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన

## ఎస్ఐ ఆవుల తిరుపతి సర్పంచ్ జడల శ్రీకాంత్



**వీణవంక మార్చ్ 11(జనం సాక్షి)** వీణవంక మండలంలోని హిమ్మత్ నగర్ గ్రామ క్రాస్ వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా ఎస్ఐ ఆవుల తిరుపతి,సర్పంచ్ జడల శ్రీకాంత్, పాలకవర్గంతో కలిసి బుధవారం చలివేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్ఐ ఆవుల తిరుపతి,సర్పంచ్ జడల శ్రీకాంత్ మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని వారు అన్నారు .ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేక శ్రీనివాస్,మాజీ ఎంపిటిసి నల్ల మమతా తిరుపతి రెడ్డి,లకోట వెంకన్న, సదాశివరెడ్డి, రమేష్,సంపత్,కుమార్,మహేందర్, శ్రీనివాస్,తోపాటు నాయకులు వార్డ్ మెంబర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సెస్‌లో పనిచేసే కార్మికులకు పదోన్నతులు కల్పించాలి

### తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్

### సిఐటియు, నాయకులు



**సిరిసిల్ల టౌన్ మార్చి 11 (జనం సాక్షి)** పట్టణ గ్రామాల్లో పనిచేస్తున్న సెస్ సిబ్బందికి పదోన్నతులు కల్పించాలని, పెండింగ్ లో ఉన్న సమస్యల్ని పరిష్కరించాలని, తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే,ఈశ్వర్ రావు డిమాండ్ చేశారు. సెస్ ఉద్యోగులు చాలాకాలంగా ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించాలని కోరుతూ బుధవారం 72 గంటల విధుల బహిష్కరణకు సిఐటియు ఆధ్వర్యంలో ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ పిలుపునిచ్చింది. స్థానిక సెస్ లో ఏర్పాటు చేసిన విధుల బహిష్కరణ సమ్మె కార్యక్రమంలో సి,ఐ,టి,యు నాయకులు ఎగుమంటి ఎల్లారెడ్డి ,ఎలక్ట్రిసిటీ రాష్ట్ర అధ్యక్షులు ఈశ్వరరావు మాట్లాడుతూ చాలాకాలంగా సెస్ కార్మిక ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని. ఎఫ్,టి,ఎం, పునరుద్ధరించాలని అసిస్టెంట్ హెల్పర్ అనే పేరును జే,ఎల్,ఎం గా మార్చాలని, విధులు నిర్వహిస్తున్న సమయంలో మరణించిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, వెంటనే రెగ్యులరైజ్ చేయాలని కోరారు. అనేకసార్లు చైర్మన్ కు,సెస్ ఎం,డికి వినతి పత్రాలు అందించినా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సమస్యల్ని పరిష్కరించాలని, లేనిచో నిరవధిక సమ్మెకు వెళతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్, స్వామి, స్టేట్ డిప్యూటీ సెక్రటరీ ఎస్, చంద్రా రెడ్డి, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కిరణ్ కుమార్, జిల్లా అధ్యక్షులు కర్నాల అనిల్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ బుకింగ్ పేరుతో మోసాలు.. జాగ్రత్త




**ముస్తాబాద్ మార్చి 11 (జనం సాక్షి)**వంట గ్యాస్ సిలిండర్ల కొరత ఉందన్న ఆందోళనను సైబర్ కేటుగాళ్లు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. గ్యాస్ బుకింగ్ కోసం ఆన్‌లైన్‌లో వెతికే అమాయకులే లక్ష్యంగా కొత్త తరహా మోసాలకు తెరతీశారు. తక్షణమే సిలిండర్ డెలివరీ చేస్తామంటూ, అదనపు సిలిండర్లు ఇస్తామంటూ సామాజిక మాధ్యమాల్లో నకిలీ ప్రకటనలు ఇస్తూ బురిడీ కొట్టిస్తున్నారు. వాట్సాప్, ఎస్‌ఎంఎస్‌ల ద్వారా ఫేక్ వెబ్‌సైట్ లింకులను పంపిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. ముఖ్యంగా, ఆన్‌లైన్‌లో ముందుగా డబ్బులు చెల్లిస్తే గ్యారెంటీగా, అత్యవసరంగా గ్యాస్ సరఫరా చేస్తామని నమ్మబలికే సందేశాలు వస్తే అవి కచ్చితంగా సైబర్ మోసాలేనని ప్రజలు గ్రహించాలి.ఇలాంటి అనుమానాస్పద లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ క్లిక్ చేయకూడదు. సిలిండర్ బుకింగ్ లేదా ఆన్‌లైన్ చెల్లింపుల కోసం గ్యాస్ కంపెనీల అధికారిక వెబ్‌సైట్లను లేదా అధీకృత గ్యాస్ ఏజెన్సీలను మాత్రమే ఆశ్రయించాలి. ఆకర్షణీయమైన ఆఫర్లు చూసి గుర్తుతెలియని వ్యక్తులకు మీ బ్యాంక్ ఖాతా వివరాలు, ఓటీపీ, యూపీఐ పిన్ వంటివి ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదు. నకిలీ వెబ్‌సై ట్లలో వివరాలు నమోదు చేయడం ద్వారా మీ వ్యక్తిగత, ఆర్థిక సమాచారం సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కి బ్యాంక్ ఖాతాలు ఖాళీ అయ్యే ప్రమాదం ఉంది. ఒకవేళ ఎవరైనా ఇలాంటి సైబర్ మోసాలకు గురైతే ఏమాత్రం ఆలస్యం చేయకుండా తక్షణమే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1930 కి కాల్ చేయాలి.లేదా ఇ.ఎవతీఇతీతిఎవ.ఐనీల.తిని వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలి.

# ప్రభుత్వ ధవఖానలో ప్రత్యేక వైద్య శిబిరానికి స్పందన

**ముస్తాబాద్ మార్చి 11 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండలం పోతుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అఫిజా ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా పొత్గల్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం లో బుధవారం ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మండల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యం తో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయగా మొత్తం 306 ఓ యు టి పేషెంట్ కి టెస్ట్ లు 214, మరియు రెఫరల్ 52 మందికి చూడడం జరిగినది. గ్రామ సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ శ్రీనివాస్, హాజరయ్యారు వైద్య శిబిరాన్ని సందర్శించారు సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల ప్రభుత్వం ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా ఉండాలని ఒక సంకల్పంతో 99 రోజుల కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరాన్ని నిర్వహించి గ్రామీణ ప్రాంతాలలో ఉచిత శిబిరాలు నిర్వహించి వైద్య పరీక్షలు చేయించి ప్రజల ఆరోగ్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోల కృష్ణ, డాక్టర్ అఫీజా, వార్డ్ మెంబర్స్ తోట ధర్మేందర్, గీస శంకర్, ప్రసాద్ ఆరోగ్య పర్యవేక్షకుడు, సూపర్వైజర్ లు ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు. మండల ప్రజలు ఇలాంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్య సమస్యలను నిపుణులైన వైద్యులతో పరీక్షించు కోవాలని సూచించారు డాక్టర్ అపీజా



# అంజన్న ఆశీర్వాద యాత్రను విజయవంతం చేయండి

### బీజేపీ మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్



**గన్నేరువరం, మార్చి 11 (జనంసాక్షి):** గన్నేరువరం మండలకేంద్రంలో వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో బుధవారం బిజెపి మండల అధ్యక్షులు తిప్పర్తి నికేష్ ఆధ్వర్యంలో మండల సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర రెడ్డి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ పదివేల మంది కార్యకర్తలతో అంజన్న ఆశీర్వాద పాదయాత్ర చేయబోతున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో కేంద్ర హోం శాఖ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్, పాల్గొంటారని తెలిపారు. మార్చి14 శనివారం ఉదయం 6 గంటలకు మహాశక్తి దేవాలయం, కరీంనగర్ నుండి కొండగట్టు వరకు పాదయాత్రలో మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని గన్నేరువరం మండల ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏలేటి చంద్రారెడ్డి, బొమ్మాడి సురేందర్ రెడ్డి, పుల్లెల రాములు, మచ్చ సాయి క్రిష్ణ,పుల్లెల జగన్మోహన్, దానవేని ప్రశాంత్,ఏలేటి శేఖర్ రెడ్డి, దానవీని ప్రశాంత్,కుర్ర హరీష్,బోయిని వేణు తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

**ముత్తారం మార్చి 11:** పశు పోషకులు తమ పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని హరిపురం సర్పంచ్ మెంగని సమత అన్నారు.బుధవారం ముత్తారం మండలం హరిపురం గ్రామంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. పశువుల్లో గాలికుంటు వ్యాధి సోకితే పాల ఉత్పత్తి తగ్గుతుందన్నారు.ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారి కళ్యాణి ఆధ్వర్యంలో గ్రామంలోని పశువులకు టీకాలు వేయించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సారయ్య, సుధాకర్, రమేష్ తోపాటు రైతలు మెంగని తిరుపతి తదితరులు పాల్గొన్నారు



# అమెరికా ఇజ్రాయిల్ ఇరాన్ దేశం పై జరిపే దమనకాండను వ్యతిరేకిద్దాం




**కరీంనగర్ టౌన్ మార్చి 11 ( జనం సాక్షి )**ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో అఖిల భారత కమిటీ పిలుపు లో భాగంగా కండ్లకు గంతలు కట్టి తెలంగాణ చౌరస్తా వద్ద నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లు గజ్జెల శ్రీకాంత్, నరేష్ పటేల్ మాట్లాడుతూ ప్రపంచ శాంతి కి విఘాతం కలిగిస్తున్న ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ట్రంప్ ఇప్పటికే వెనిజులా అధ్యక్షుని బంధించడం మరియు ఇరాన్ అయతుల్లా ఆల్ ఖామెనినీ మట్టుపెట్టడం అంటే ప్రపంచ దేశాలను తన అధీనంలోకి తీసుకోవాలన్న ఆలోచనను విరమించుకోవాలని అన్నారు. భారత విదేశాంగ శాఖ అమెరికా ట్రంప్ ప్రభుత్వానికి తొత్తుగా వ్యవహరించడం సరైంది కాదని ఆయన అన్నారు. భారత విదేశాంగ శాఖ స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోవాలని మరియు ఇరాన్ పై జరుగుతున్న దాడులను ఖండించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కంపల్లి అరవింద్, సహాయ కార్యదర్శిలు ఇసాక్, ఆకాష్ , నాయకు అంజి, సన్నీ, రాకేష్, జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ నాయక్,, అశోక్, సహాయ కార్యదర్శి అరవింద్, నాయకులు విజయ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చిక్కులు పంపిణీ చేసిన

### కోరుట్ల కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి



**ఇబ్రహీంపట్నం, మార్చ్ 10,(జనం సాక్షి )** ఇబ్రహీంపట్నం మం డల కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయక నిధి ద్వారా మంజూరైనా 22 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.10 లక్షల 60 వేల రూపాయలు విలువైన చెక్కులను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు గారు చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న ముఖ్యమంత్రి సహాయక నిధి పథకం ద్వారా పేదలకు లబ్ధి కలుగుతుందని అన్నారు .ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బోడిగం రాజు, వైస్ చైర్మన్ ఎల్లాల వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల అధికారులు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సర్పంచ్ లు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

# ప్రజల మనిషి మోహన్ రెడ్డి గ్రామానికి వైకుంఠ రథాన్ని అందజేశారు

## స్వచ్ఛంద సేవకుడు మోహన్ రెడ్డి మరణం ప్రజలకు పార్టీకి తీరని లోటు

**మార్చి 11 ( జనం సాక్షి )**రామారెడ్డి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ జెడ్పిటిసి నా రెడ్డి మోహన్ రెడ్డి సోమవారం మధ్యాహ్నం మరణించిన వార్త తెలియగానే తన అభిమానులు కార్యకర్తలు ఆర్తనాధాలతో అయోమయంలో పడ్డారు. నిన్ననే మా గ్రామానికి వచ్చి పుట్టినరోజు సంబరాలు చేసుకొని గ్రామాలలో సమస్యలను అడిగి చేసుకున్నారని, రామారెడ్డి మండలంలో పలు గ్రామాల ప్రజలు కార్యకర్తలు చెప్పుకుంటూ వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నా రెడ్డి మోహన్ రెడ్డి జెడ్పిటిసిగా ఉన్నా కానీ ఒక సామాన్య కార్యకర్తగా మరియు అన్ని పార్టీల వ్యక్తులతో సంబంధం ఉన్నటువంటి వ్యక్తి మోహన్ రెడ్డి. మరియు రియల్ ఎస్టేట్ వ్యాపారం లో చాలా అనుభవం ఉన్నటువంటి వ్యక్తి ఎంతోమందికి ఉపాధి కల్పించి నటువ ఒటి మంచి నాయకున్ని కోల్పోవడం చాలా బాధాకరం. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీకి ఒక మంచి సైనికుడిగా రామారెడ్డి మండలానికి ఒక ఆప్తుడుగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతో మండలం సమస్యనే కాకుండా జిల్లా సమస్యలు కూడా ఎప్పటికి అప్పుడు చెబుతూ ప్రతినిత్యం ప్రజల కోసం ఆలోచించే వ్యక్తి మోహన్ రెడ్డి.ముఖ్యంగా మోహన్ రెడ్డి కి ఒక మంచి అలవాటు ఉండేది ఎవరైనా చనిపోయి నారు అని అంటే వారికి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించే ఆపద్బాంధవుడు. జెడ్పిటిసి గా గెలవగానే రామారెడ్డి లో వైకుంఠ రథాన్ని తన తల్లిదండ్రుల పేరు మీద గ్రామానికి అందజేశారు. అలాంటి వారు చనిపోవడం చాలా బాధాకరం పల్లెల్లో తండాలలో పట్టున్న నాయకుడు ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడు మోహన్ రెడ్డి అన్న. అన్న రామారెడ్డి మండల ప్రజలలోనే కాకుండా కామారెడ్డి జిల్లా లో ఒక స్థానం సంపాదించినటువంటి వ్యక్తి. రాజకీయంలో తక్కువ సమయంలో వచ్చి మంచి పేరు సంపాదించుకున్న టువంటి మాజీ జడ్పిటిసి మోహన్ రెడ్డి. కులమతాలకు అతీతంగా ఏ సమస్య ఉన్న ఆ సమస్యను తన సమస్యగా భావించి పరిష్కరించే దిశగా అడుగులు వేసిన వ్యక్తి మోహన్ రెడ్డి. ఆయన మరణం ఒక్క కాంగ్రెస్ పార్టీకే కాకుండా అనేకమంది అనాధలకు నమ్ముకున్నటువంటి కార్యకర్తలకు తీరని లోటు. కానీ నీ జ్ఞాపకాలు చిరస్థాయిగా నిలువవు అనేది నిజం మీరు నవ్వుతూ మాట్లాడే వ్యక్తిత్వం మీకు ఏవ్యక్తి కనబడిన ఏ పార్టీ వ్యక్తి కనబడిన నవ్వుతూ నవ్విస్తూ సమస్యను పరిష్కరించే దిశగా వెళ్లే వ్యక్తి మోహన్ రెడ్డి. నీవు మా ముందు లేకున్నా మీరు ఎప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా చిరంజీవిగా మీకు స్థానం ఉంటుందన్న. మనసున్న మహారాజు మన నా రెడ్డి మోహన్ రెడ్డి అన్న జోహార్ మోహన్ రెడ్డి అన్నగారికి. ఇట్లు రామారెడ్డి మండల ప్రజలు మరియు జిల్లా పరిషత్ మీ ఆత్మీయ సోదరులు. ఆ భగవంతుని ప్రార్థిస్తూ మీకు మీ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నాము.



# ఎస్‌టియు ఆధ్వర్యంలో మహిళ ఉపాధ్యాయునిలకు ఘనంగా సన్మానం

## ఎస్‌టియు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి సాన కిషన్



**కరీంనగర్ టౌన్ మార్చి 11 ( జనం సాక్షి )**మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకోని జెడ్పిహెచ్ఎస్ కనగర్తి పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయునులు వాణి,సంజన, శ్రుతకీర్తి , సి ఆర్ పి వనిత లను ఎస్ టి యు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి సాన కిషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది . ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేంద్రప్రసాద్ , ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి మాట్లాడుతూ ఎక్కడైతే స్త్రీలు గౌరవించబడతారో అక్కడ సుఖసంతోషాలు కలుగుతాయని, ఒక స్త్రీ విద్య వంతురాలు ఐతే ఇంటిని , సమాజాన్ని మార్చే శక్తి కలిగి వుంటుందని పేర్కొనడం జరిగింది .సాన కిషన్ మాట్లాడుతూ మన సనాతన ధర్మంలో స్త్రీకి ప్రత్యేక స్థానం ఉందని మనం ఎవరినైనా ఆహ్వానించేటప్పుడు శ్రీమతి శ్రీ అని రాస్తామని, అదేవిధంగా మనం దేవతలను కొలిచేటపుడు రాధాకృష్ణులు, లక్ష్మి నరసింహస్వామి,సీతారాములు అని ప్రస్తావిస్తాం అని తెలిపారు. స్త్రీని గౌరవించడం మన అందరి బాధ్యత అని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్ , పవన్ స్వామి , రిటైర్డ్ ఉపాధ్యాయులు, రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# వైన్ షాప్‌లో 25 లక్షల గోల్‌మాల్

## ముగ్గురిపై కేసు నమోదు

## ఎస్సై ఆవుల తిరుపతి

**వీణవంక మార్చి 11 (జనం సాక్షి)** వీణవంక యజమాని నమ్మకాన్ని ఆసరాగా చేసుకుని లక్షలాది రూపాయల నగదు కాజేసిన ఘటన వీణవంక మండలంలో వెలుగుచూసింది.ఈ ఘటనలో ముగ్గురిపై పోలీసులు కేసు నమోదు చేశారు.ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం..వీణవంక మండలంలోని చల్లూరు గ్రామానికి చెందిన గంధ్ర రాజేశ్వర రావు,గ్రామంలో 'నాగేంద్ర వైన్స్' నడుపుతున్నాడు.2024లో తన షాపులో పని చేయడానికి అదే గ్రామానికి చెందిన అన్నదమ్ములు కొమిరె అజయ్,కొమిరె అనిల్ లను వైన్ షాప్ లో పనిలో చేర్చుకున్నారు. షాపు లావాదేవీలన్నీ వీరికే అప్పగించారు.అవకతవకల గుర్తింపు గత రెండు సంవత్సరాలుగా షాపు కలెక్షన్లలో తేడాలు రావడంతో, యజమాని అకౌంటెంట్‌తో లెక్కలు చేయించారు.ఈ పరిశీలనలో సుమారు రూ.25 లక్షల రూపాయలు తక్కువగా ఉన్నట్లు తేలింది.దీనిపై యజమాని అజయ్ అనిల్ లను నిలదీయగా,వారు తమ తప్పును అంగీకరించారు .డబ్బులు వినియోగంనిందితులు తెలిపిన వివరాల ప్రకారంమొత్తం రూ. 25 లక్షలలో 20 లక్షలు తమ జల్సాలకు,వ్యక్తిగత అవసరాలకు వాడుకున్నారుమిగిలిన రూ. 5 లక్షలను తమ మామ పెద్దపల్లికి చెందిన గడ్డం పర్శరాములు కి ఇచ్చి ప్లాట్ కొనుగోలు చేసినట్లు ఒప్పుకున్నారు.పోలీస్ సమక్షంలోకాజేసిన డబ్బును తిరిగి ఇస్తామని గడువు కోరిన నిందితుల సమయం ముగిసినా డబ్బు చెల్లించలేదు.పైగా డబ్బులు అడిగినందుకు యజమాని రాజేశ్వర రావును చంపుతామని బెదిరించారు.బాధితుడి ఫిర్యాదు మేరకు కొమిరె అజయ్,కొమిరె అనిల్, గడ్డం పర్శరాములుపై చీటింగ్ (మోసం) నమ్మకద్రోహం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు.




# డ్రగ్స్, గంజాయి, బెట్టింగ్‌కు యువత దూరంగా ఉండాలి

## డివైఎఫ్ఐ ప్రచురించిన అవగాహన కరపత్రం ఆవిష్కరణ




**కరీంనగర్ టౌన్ మార్చి 11 ( జనం సాక్షి )**డ్రగ్స్, గంజాయి, ఆన్‌లైన్ బెట్టింగ్ వంటి సామాజిక రుగ్మతలు యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాయని జిల్లా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ గారు, అడిషనల్ డీసీపీ వేంకటరమణ గారు అన్నారు. డివైఎఫ్ఐ (ఆజఈఎ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డ్రగ్స్, గంజాయి మరియు బెట్టింగ్‌లపై యువతలో అవగాహన కల్పించేందుకు ప్రచురించిన కరపత్రాన్ని వారు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీకిరణ్ మాట్లాడుతూ ప్రస్తుతం యువతలో కొంతమంది డ్రగ్స్, గంజాయి, ఆన్‌లైన్ బెట్టింగ్ వంటి చెడు అలవాట్ల బారిన పడటం సమాజానికి ఆందోళన కలిగించే విషయమని అన్నారు. మత్తు పదార్థాలు యువత ఆరోగ్యాన్ని, చదువును, భవిష్యత్తును పూర్తిగా దెబ్బతీస్తాయని తెలిపారు. యువత తమ లక్ష్యాలను సాధించేందుకు కష్టపడి చదువుకుని మంచి మార్గంలో ముందుకు సాగాలని సూచించారు. డివైఎఫ్ఐ చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని ఆజఈఎ జిల్లా కమిటీని వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్,రాజ్ కుమార్ సహాయ కార్యదర్శులు అశోక్,అరవింద్ నాయకులు, విజయ్,అజేయ్, తదితరులు పాల్గొన్నారు.

# మంథని వాసికి అరుదైన గౌరవం

## డాక్టర్ ప్రియాంకకు ఘనంగా సన్మానం



**మంథని, ( జనంసాక్షి ) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మంథని కి చెందిన డాక్టర్ రామడుగు ప్రియాంక ను బుధవారం ఘనంగా సన్మానించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారు ఈ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. చర్మ వ్యాధి నిపుణురాలుగా మంచి గుర్తింపు పొందిన ప్రియాంకను ఉత్తమ వైద్యురాలుగా గుర్తించి ఈ ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రియాంక తండ్రి రిటైర్డ్ ప్రభుత్వ ప్రధాన ఉపాధ్యాయులుగా మంచి పేరు తెచ్చుకున్నారు. స్థానిక మార్గదర్శి పాఠశాలలో చురుకైనా విద్యార్థినిగా ప్రియాంక మంచి మార్కులతో ఉత్తీర్ణురాలై మెడిసిన్ లో సీటు సంపాదించారు. అనంతరం వైద్యవృత్తిలో స్థిరపడి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. ప్రియాంకకు ఉత్తమ వైద్యులుగా అవార్డు రావడంపై స్థానికంగా ప్రశంసలు వ్యక్తం అవుతున్నాయి.

# ఉపాధ్యాయురాలి తీరుపై హనుమాన్ మాలధారుల నిరసన

**ఎడపల్లి, మార్చి 11 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండలంలోని మంగళ్ పహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఒక ఉపాధ్యాయురాలు తీరు వివాదాస్పదంగా మారింది. పదవ తరగతి చదువుతున్న ఒక విద్యార్థి హనుమాన్ మాల ధరించి పాఠశాలకు రాగా, సదరు ఉపాధ్యాయురాలు ఆ విద్యార్థిని ఉద్దేశించి కించపరిచేలా మాట్లాడారని ఆరోపిస్తూ హనుమాన్ స్వాములు పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. ఉపాధ్యాయురాలి ప్రవర్తన తమ మతపరమైన మనోభావాలను దెబ్బతీసిందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ, స్వాములు పాఠశాల గేటు ఎదుట భజన చేస్తూ ఆందోళన నిర్వహించారు. అనంతరం మంగళ్ పాడ్ క్రాసింగ్ వద్ద రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. విషయం తెలుసుకున్న ఎస్సై రమ హనుమాన్ మాలధారులను సముదాయించి నిరసన విరమింప జేశారు.



# కూల్చిన స్థలాల్లోనే ఇండ్లు కట్టించాలి-సంపత్ గౌడ్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 11 (జనం సాక్షి)**తెలంగాణ జాగృతి కామారెడ్డి జిల్లా అధ్య క్షులు సంపత్ గౌడ్ ఆధ్వర్యం లోఖమ్మం జిల్లా వెలుగుమట్ల భూబాధితులకు న్యాయం చేయా లని కూల్చిన్న ఇండ్లను అక్కడే కట్టించాలని కామారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు



అనంతరం మీడియా సమావేశం లో మాట్లాడిన కామారెడ్డి జిల్లా జాగృతి అధ్య క్షులు సంపత్ గౌడ్ ఖమ్మం జిల్లా వెలుగుమట్ల భూబాధితులకు న్యాయం చేయాలని కూల్చిన్న ఇండ్లను అక్కడే కట్టించాలని,వెలుగుమట్ల భూ బాధితులకు న్యాయం చేయాలని అలాగే వారికి అండగా నిలిచేందుకు, గత మూడు రోజుల నుండి నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కు,సంఘీభావం తెలుపుతూ పోలీసుల అక్రమ అరెస్టులను ఖండిస్తూ. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్లకు,వినతిపత్రాలు ఇస్తున్న నేపథ్యంలో.కామారెడ్డి జిల్లా కలెక్టర్ కీ కామారెడ్డి జిల్లా జాగృతి అధ్యక్షులు ఎదురుగట్ల సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు వసంత, ఆటో యూనియన్ ప్రెసిడెంట్ అల్తాఫ్, క్రిస్టియన్ విభాగం అధ్యక్షులు డానియల్, స్టూడెంట్ విభాగం అధ్యక్షులు రాజేష్, ఎస్టి అధ్యక్షులు జైల్ సింగ్,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి జొన్నల రాము, వినోద్, సమంత, అధ్యక్షుడు పుల్క సాయిలు, మధు తదితరులు పాల్గొన్నారు.

# 100 ఎలుకలను తిన్న పిల్లి తీర్థయాత్రలకు పోయి భక్తి ప్రవచనాలు చేసిన విధంగా ఉన్నది బిఆర్ఎస్ నాయకుల వైఖరి

**కథలాపూర్, మార్చి 11(జనంసాక్షి)**

ఎమ్మెల్యేలకు స్పీకర్ గడ్డం ప్రసాద్ క్లీన్ చీట్ ఇవ్వడం పై విమర్శిస్తున్న బి ఆర్ ఎస్ రాష్ట్ర స్థాయి నాయకులను ఉద్దేశించి కథలాపూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయితి నాగరాజ్ ప్రెస్ మిట్ నిర్వహించి మీడియా తో మాట్లాడుతూ, పార్టీ ఫిరాయింపులను మొదలుపెట్టింది బిఆర్ఎస్ పార్టీ అన్న విషయాన్ని బహుశా బిఆర్ఎస్ నాయకులు మరిచిపోయి ఉన్నట్టున్నారు గతంలో తెలంగాణలో ఈ పార్టీ ఆ పార్టీ అన్న భేదం లేకుండా అన్ని పార్టీల నుండి ముప్పై ఎనిమిది నుండి ముప్పై తొమ్మిది ఎమ్మెల్యేలను చేర్చుకొని ప్రతిపక్షమే ఉండొద్దని అనైతిక దుర్మార్గపు కుట్రపూరిత రాజకీయం చేసి దానిపైన ఎవరైనా ప్రశ్నిస్తే మా పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి మా పార్టీలో చేరుతున్నారు దానిని మేము వద్దంటామా అని నిస్సిగ్గుగా చెప్పిన నాయకుడు కేసీఆర్ అలాంటి కేసీఆర్ ప్రజల ఓట్లతో ఎమ్మెల్యేగా గెలిచి ఫామ్ హౌస్ కి పరిమితమయ్యాడే తప్ప ప్రజా సమస్యలపై శాసనసభలో గానీ నియోజకవర్గంలో గాని మాట్లాడిన పాపాన పోలేదు అన్న విషయం వారు గుర్తుంచుకోవాలని తెలిపారు, వారు అంటున్న పది మంది ఎమ్మెల్యేలు తమ పార్టీ నాయకత్వం పై నమ్మకం లేకనే పార్టీలకతీతంగా అభివృద్ధి చేస్తున్నటువంటి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారితో కలసి తమ నియోజకవర్గాలను అభివృద్ధి చేసుకోవాలన్న సదుద్దేశంతోనే వారు కాంగ్రెస్ తో సన్నిహిత్యంగా ఉన్నారే తప్ప పార్టీ వీడలేదని వారు చెబుతున్న వినకుండా కనీసం వారిని తమ నాయకత్వంపై నమ్మకం కలిగించేలా చేయకుండా ఎంతసేపు పార్టీ ఫిరాయించారు అనర్హత వేటు వేయాలి అనే నినాదమే తప్ప ఆ గెలిచిన ఎమ్మెల్యేలను తమ నాయకత్వంపై నమ్మకం కలిగేలా చేసుకోలేని అసమర్ధ నాయకత్వాన్ని కప్పిపుచ్చుకోవడానికి కేటీఆర్ మీడియా ముందుకు వచ్చి ఇలా బహిరంగంగా రాహుల్ గాంధీ ని సైతం విమర్శించడం సిగ్గుచేటని అందుకు అతని ప్రధాన ఉద్దేశం రాష్ట్ర మీడియా తో పాటు జాతీయ మీడియాలో కూడా తన పేరు వినబడాలనే చిల్లర ఉద్దేశంతోనే తప్ప మరి ఇంకోటి లేదని తెలిపారు, చివరిగా మాట్లాడుతూ ఎవరు చేసుకున్న కర్మ వారిని విడిచిపెట్టదు



అనిన విధంగా పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించింది బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఇప్పుడు అదే వారికి శాపం గా మారి పార్టీ మనుగడానే ప్రశ్నార్థకంగా మర్చిందని కాంగ్రెస్ పార్టీ తలుచుకుంటే వేళ్లపై లెక్కించే రోజుల్లోనే బిఆర్ఎస్ పార్టీ భూస్థాపితం అవుతుందని కానీ మేము అలాంటి పార్టీ ఫిరాయింపులకు విరుద్ధం కాబట్టే ఇప్పటికైనా మీ పార్టీ మనుగడలో ఉందని ఇకనైనా ఇలాంటి చిల్లర ప్రయత్నాలు మానుకొని తమ పార్టీ సభ్యులకు తమ నాయకత్వంపై నమ్మకాన్ని పెంచే పనులు చేయాలని హితవు పలికారు.

# వేం నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన వినయ్ రెడ్డి

**ఆర్మూర్,మార్చి11 (జనంసాక్షి):**



తెలంగాణ కాంగ్రెస్ నుండి రాజ్యసభ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డిని ఆర్మూర్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారి నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చాన్ని అందించి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.

# నా రెడ్డి మోహన్ రెడ్డి భౌతిక కాయానికి నివాళులర్పించిన షబ్బీర్ అలీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 11 (జనం సాక్షి)**

కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీలో తీవ్ర విషాదం నెలకొంది. మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ జెడ్పిటిసి, జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్ రెడ్డి భౌతిక కాయానికి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ బుధవారం నివాళులర్పించారు.తూప్రాన్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్న షబ్బీర్ అలీ, మోహన్ రెడ్డి మృతదేహాన్ని పరిశీలించి సంతాపం వ్యక్తం చేశారు.ఆసుపత్రి అధికారులతో మాట్లాడి, మోహన్ రెడ్డి మృతదేహానికి దగ్గరుండి పోస్టుమార్టం ప్రక్రియ త్వరగా పూర్తయ్యేలా చూశారు.మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని ఓదార్చారు. పార్టీ ఒక బలమైన నాయకుడిని కోల్పోయిందని, వారి కుటుంబానికి ప్రభుత్వం మరియు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.



# న్యాయం జరిగే వరకు కవితక్క వెంటే మేముంటాం

## తెలంగాణ ఆదివాసి జాగృతి

- కవితక్క దీక్షకు తెలంగాణ ఆదివాసి జాగృతి రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు మద్దతు
- పేదల ఇల్లులు కూల్చడమే కాంగ్రెస్ ప్రజాపాలన నా..?
- పేదల బ్రతుకులపై బుల్డోజర్లు పెడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం
- తెలంగాణ ఆదివాసి జాగృతి రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు ఆవేదన

**హుజురాబాద్, మార్చి 11 ( జనంసాక్షి) :**



ప్రభుత్వము భూదాన భూములలో నివసిస్తున్న ఇల్లు లేని నిరుపేద ప్రజల ఇళ్లను అన్యాయం గా కూల్చేసి రాజకీయ బడా నాయకులకు ధార దత్తం చేయడం కోసమే స్థానిక జిల్లా కలెక్టర్ పనిచేస్తున్నట్లు కనిపిస్తుందని, ఇట్టి విషయం పైన ఖమ్మంలో వెలుగుమట్ల ఇల్లు లేని పేద ప్రజల కోసం ప్రజాసామికంగా పోరాటం చేసున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితక్క ని మరియు డాక్టర్ విశారదన్ మహారాజ్ ను పోలీసులు అరెస్టు చేయడానికి తమ సంఘం వ్యతిరేకిస్తుందని తెలంగాణ ఆదివాసి జాగృతి రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు పేర్కొన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పేదల పక్షాన నిలబడి పోరాడుతున్నతెలంగాణ జాగృతి అధినేత్రి కవితక్క ధైర్యానికి, నిబద్ధతకు మనమందరం సెల్యూట్ చేయాలన్నారు.అరెస్ట్ చేసినా వెనక్కి తగ్గను? బాధితులకు న్యాయం జరిగే వరకు నా దీక్ష ఆగదు అని కవితక్క చెప్పడం ఆమె ప్రజల పట్ల ఉన్న అంకితభావానికి నిదర్శనం అని అన్నారు.వెలుగుమట్లలో ఇళు కూల్చేసి బాధితులను రోడ్డున పెట్టిన ప్రభుత్వం వెంటనే దిగివచ్చి అదే చోట వారికి ఇంటి స్థలాలు ఇవ్వాలనీ, అలాగే ఇందిరమ్మ ఇండ్లు కట్టించి వారికి న్యాయం చేయాలన్నారు.కవితక్క పోరాటం ఒక వ్యక్తి కోసం కాదు? అది బాధితుల గుండె నొప్పి కోసం, వారి భవిష్యత్తు కోసం అన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి బాధితులకు న్యాయం చేయాలనీ, అప్పటివరకు ఈ పోరాటం ఆగదు, ఈ దీక్ష ఆగదు, న్యాయం జరిగే వరకు కవితక్క కు తెలంగాణ ఆదివాసి జాగృతి అండగా ఉంటుందని తెలియజేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమానికి తమ సంఘం సిద్ధంగా ఉందని లోకిని రాజు పేర్కొన్నారు.

# అంజనిలో ఉచిత పశువైద్య శిబిరం

**పెద్ద కొడప్గల్ మార్చి 11 (జనంసాక్షి):**



పెద్ద కొడప్గల్ మండలంలోని అంజనీ గ్రామంలో బుధవారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాలమిత్ర రవీందర్ మాట్లాడుతూ.. అధికారుల ఆదేశాల మేరకు అంజని గ్రామంలో బుధవారం 115 ఆవులకు, 67 గేదెలకు గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు యజమానులు ఉన్నారు.




# ఇఫ్కో నానో ఉత్తమ ఆదర్శ రైతుగా గొడుగు స్వామి యాదవ్

**గన్నేరువరం, మార్చి 11 (జనంసాక్షి):**

గన్నేరువరం మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన గొడుగు స్వామి యాదవ్ ఇఫ్కో నానో యూరియా ఆదర్శ రైతు పురస్కారం బుధవారం కరీంనగర్ జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి చేతులమీదుగా అందుకున్నారు. తనకున్న వ్యవసాయ భూమిలో, కౌలు తీసుకున్న భూమిలో నానో యూరియా ను వరి, మొక్కజొన్న పంటలపై పిచికారి చేసి ఉత్తమ ఫలితాలు సాధించినందుకు గాను ఈ అవార్డును ఇఫ్కో నానో కంపెనీ వారు ప్రధానం చేసినట్లు గన్నేరువరం మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి తెలిపారు.

# ఎర్రజొన్న రైతులకు న్యాయం చేయాలి




**ఆర్మూర్, మార్చి11(జనంసాక్షి):**

ఎర్ర జొన్న రైతులను రాష్ట్ర ప్రభుత్వం సరైన మద్దతు ధర అందించి న్యాయం చేయాలని సీడ్స్ యజమాని భాస్కర్ అన్నారు.ఆర్మూర్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.ఎర్రజొన్న వ్యాపారస్తులు సిండికేట్ గా మారి రైతులను ఆర్థికంగా నష్టపరుస్తున్నారన్నారు.తాను ఒక రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తినని,రైతు శ్రేయస్సు ముఖ్యమన్నారు.ఆర్మూర్ నియోజకవర్గంలో ఎర్ర జొన్న వ్యాపారస్తులు మాఫియా గా మారారని ఆరోపించారు.రైతుల వద్ద నుండి వ్యాపారస్తులు బై బ్యాక్ ఒప్పందం కుదుర్చుకుని పంట దిగుబడి వచ్చే సమయంలో తుంగలో తొక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తనను కూడా సిండికేట్ గా సభ్యుడిగా మారాలని ఒత్తిడి చేశారని స్పష్టం చేశారు.రైతు పక్షపాతిగా తాను సిండికేట్ లో సభ్యుడిగా చేరనని చెప్పడంతో తనపై కక్షపూరితంగా గతంలో కేసులు సైతం చేశారన్నారు.ఎర్రజొన్న రైతులకు మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఎర్ర జొన్న వ్యాపారస్తులు సిండికేట్ గా మారి కిలో 41 రూపాయలు ఉన్న ఎర్ర జొన్న అమాంతం 33 రూపాయలకు దిగజార్చారని అన్నారు.జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సుదర్శన్ రెడ్డి,ఎమ్మెల్యేలు,జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# ఎర్రజొన్న రైతులను ఆదుకోవాలి

**ఆర్మూర్,మార్చి11(జనంసాక్షి):**

ఆర్మూర్ నియోజకవర్గంలో ఎర్ర జొన్న రైతులను వ్యాపారులు సిండికేట్ గా మారి రైతులను ఆర్థికంగా నష్టపరుస్తున్నారన్న బిజెపి రైతు మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నూతుల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు మందుల బాలు అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు.ఎర్ర జొన్న పంట సాగు చేసిన రైతులకు మద్దతు ధర రావడంలేదని అన్నారు. వ్యాపారస్తులు సిండికేట్ గా మారి రైతులను నడ్డి విరుస్తున్నారన్నారు.ఎర్ర జొన్న కిలో 41 రూపాయి ఉండగా వ్యాపారస్తులు సిండికేట్ గా మారి 33 రూపాయలకు దిగేలా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులకు మద్దతు ధర వచ్చేలా జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.





## ఎయిర్టెల్ టవర్ జనాసాల మధ్య నిర్మించొద్దని గ్రామస్తుల రిలే నిరహార దీక్ష

**ఎల్లారెడ్డిపేట, మార్చి 11, (జనంసాక్షి) :**
ఎల్లారెడ్డిపేట మండలంలోని అల్మాస్‌పూర్ గ్రామంలో జనవాసాల మధ్య ఎయిర్టెల్ టవర్ నిర్మాణం నిర్మాణం వద్దని గ్రామానికి దూరంగా నిర్మించుకోవాలని 5,6,7 వార్డుల ప్రజలు బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట టెంట్ వేసుకొని రిలే నిరాహార దీక్షలు చేపట్టి నిరసన తెలిపారు. ప్రజలకు మద్దతుగా గ్రామ సర్పంచ్ వెంకటరెడ్డి, వార్డు సభ్యులు బదేరమేష్, ఉచ్చిడి పవన్‌రెడ్డి, గట్ల మహిపాల్‌రెడ్డిలు రిలే నిరాహార దీక్షల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటరెడ్డి మాట్లాడుతూ ఎయిర్టెల్ టవర్ జనవాసాల మధ్య నిర్మించడానికి గ్రామపంచాయతీ ఎలాంటి పర్మిషన్ ఇవ్వలేదని కేంద్ర ప్రభుత్వ అనుమతితో 6వవార్డులోని తడకమండ్ల కరుణాకర్‌రెడ్డికి చెందిన ఖాళీ స్థలంలో ఎయిర్టెల్ సమస్త ఉద్యోగులు నిర్మాణం ప్రారంభించారని తెలిపారు. జనవాసాల మధ్య ఎయిర్టెల్ టవర్ నిర్మించవద్దని రేడియేషన్ వల్ల ప్రజల ఆరోగ్యాలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉన్నందున పిల్లల భవిష్యత్తును దృష్టిలోపెట్టుకొని నిర్మాణం చేయవద్దని కోరారు. టవర్ గ్రామ ప్రజలకు అవసరమే కాని గ్రామానికి దూరంలో నిర్మించుకుంటే తమకు అభ్యంతరం లేదని ఆయన తెలిపారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్, స్థానిక తహశీల్దార్, ఎంపిడివో, సిఐ, ఎస్ఐల వద్దకు వెళ్లి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేకపోవడంతో రిలే నిరాహార దీక్షలను ప్రారంభించడం జరిగిందన్నారు. జనవాసాల మధ్య ఎయిర్టెల్ టవర్ నిర్మాణం నిలిపివేస్తునట్లు జిల్లా కలెక్టర్ ప్రకటించే వరకు రిలే నిరాహార దీక్షలు చేపడుతామని 5,6,7 వార్డుల ప్రజలు ప్రకటించారు.

## ఆక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టించే ప్రయత్నం చేసిన రైతులు

**ఎల్లారెడ్డిపేట, మార్చి 11, (జనంసాక్షి) :**
ఎల్లారెడ్డిపేట మండలంలోని పదిర, హరిదాస్‌నగర్ గ్రామాల మధ్య గల చిట్టి వాగులో నుండి మంగళవారం రాత్రి ఇసుక మాఫియా వ్యక్తులు రెండు ట్రాక్టర్‌లలో ఆక్రమంగా ఇసుక తరలించుకపోతుండగా ఆ గ్రామాలకు చెందిన సమీప పొలాల రైతులు పట్టుకొనే ప్రయత్నం చేశారు. అట్టి ట్రాక్టర్‌లో లోడ్ చేసిన ఎలాంటి అనుమతి లేని ఇసుకను ట్రాక్టర్ నెంబర్‌లతో సహా సెల్ ఫోన్‌లో రికార్డు చేసి పోలీస్ 100కు డయల్ చేశారు. వెంటనే స్పందించిన ఇద్దరు పోలీసులు ఘటన స్థలానికి చేరుకునేలోగా టిజి23టి2085, టిఎస్17టి4887 నెంబర్ ట్రాక్టర్లు ఇసుక లోడ్‌లతో పారిపోయారు. చిట్టి వాగు నుండి అధికారులు అనుమతులు ఇవ్వకున్న ఇసుక మాఫియా వ్యక్తులు ఆక్రమంగా ఇసుక తరలించడం వలన భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మా పొలాలకు నీరు అందలేక ఎండిపోయే ప్రమాదం ఉందని చిట్టి వాగు సమీప రైతులు తెలిపారు. సెల్ ఫోన్‌లో రికార్డుచేసిన ఆధారాలతో బుధవారం రెవెన్యూ, పోలీస్, మైనింగ్ అధికారులకు ఇసుక మాఫియా వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేస్తామని రైతులు తెలిపారు.








## సీల్డు టెండర్ల ఆహ్వానం

**వేములవాడ (జనంసాక్షి):**
వేములవాడ అర్బన్ మండలంలోని అగ్రహారం హనుమాన్ దేవాలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా వివిధ పనులు చేయడానికి సీల్డు టెండర్ కోరిన ఈవో ఆలయ అధికారులు తెలిపిన విధంగా ఆలయ ఆవరణలో తడకల పందిళ్ళు, క్యూ లైన్లు ఏర్పాటుకై, విద్యుత్ దీపాల అలంకరణ, మైక్ సెట్, జనరేటర్, హనుమాన్ జయంతి రోజున పూల అలంకరణ తో పాటు వివిధ టెండర్ల ఏర్పాటకై సీల్డు టెండర్ ను 13 మార్చి శుక్రవారం 11 గంటలకు బాక్స్ లో వేయాలని అనంతరం టెండర్ దారుల ముందు బాక్స్ తెరవ బడుతుందని అన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం



**వేములవాడ (జనంసాక్షి):**
పీఎంశ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు రాజారత్నం మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని వాటిని సాధించాలని, పాఠశాలతో పాటు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మల్లేశం, రాజు, రవీందర్, కోటేశ్వర్ బాలకృష్ణ, సలాం, హమీద్, జ్యోతి, శిరోమణి శ్రీలత, స్వరూప తదితరులు పాల్గొన్నారు.



## ఒక్కరోజు శిక్షణలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ కౌన్సిలర్లు

**సుల్తానాబాద్,మార్చి 11(జనంసాక్షి) :**
ఇటీవల జరిగిన రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన మున్సిపల్ చైర్పర్సన్ కౌన్సిలర్లకు బుధవారం ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించగా, సుల్తానాబాద్ నూతన మున్సిపల్ చైర్పర్సన్ బిరుదు రాధా కృష్ణ, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత, కౌన్సిలర్లు, గాజుల రాజమల్లు,ఉట్ల వర ప్రదీప్, బాకం సాయికిరణ్, చింతల రాజు, సిద్ధ తిరుపతి, తొర్రి కొండ ప్రభాకర్ అమీరిశెట్టి శ్రావణి, గ రిగే శోభారాణి, ఈర్ల స్వరూప, గా దాసు మంజుల మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ పాల్గొన్నారు.

## వాకర్ స్టాండ్ అందజేత



**సుల్తానాబాద్, మార్చి 11(జనంసాక్షి) :**
సుల్తానాబాద్ పట్టణానికి చెందిన మైనార్టీ నిరుపేద ఈ మధ్యకాలంలో కాళ్లు విరగడంతో ఆపరేషన్ చేయించుకున్న తర్వాత, నడవలేని దీన పరిస్థితిలో ఉండగా, ఇట్టి విషయాన్ని తుమ్మ రాజ్ కుమార్ కు తెలుపగా సుల్తానాబాద్ కు చెందిన కందునూరి ప్రకాష్ రావు,కు తెలపగా తక్షణమే స్పందించి తనకు నడవడం కోసం వాకర్ ను అందించడం జరిగింది.మా కోరిక మేరకు వాకర్ స్టాండ్ ను అందించిన కందునూరి ప్రకాష్ రావు కు కృతజ్ఞతలు తెలిపారు.

## బ్యాంకు డిజిటల్ సేవలపై ప్రజలకు అవగాహన



**సుల్తానాబాద్,మార్చి 11(జనంసాక్షి) :**
ఆర్బీఐ మార్గదర్శకాల మేరకు మార్చి 9 నుండి 15,వరకు నిర్వహిస్తున్న డిజిటల్ సేవలపై బ్యాంకు అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు.బుధవారం మండలంలోని సుద్దాల గ్రామంలో పేమెంట్ అవేర్‌నెస్ వీక్ సందర్భంగా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ డిజిటల్ పేమెంట్ అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సైబర్ మోసాలు, ఓటిపి లను ఎవరికీ పంచుకోకూడదని,తమ సెల్ ఫోన్లకు వచ్చిన తెలియని లింకులను ఓపెన్ చేయకూడదని బ్యాంకుల్లో ఆర్ ఈ కే వై సీ యొక్క ప్రాముఖ్యత పై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలు ఎవరిని నమ్మి తమ బ్యాంకుకు సంబంధించిన ఏలాంటి సమాచారాన్ని ఇవ్వవద్దని ఎవరికి ఏమైనా సందేహాలు ఉంటే స్వయంగా బ్యాంకుకు వచ్చి సంప్రదించి తమ అనుమానాలను నివృత్తి చేసుకోవాలని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజినల్ మేనేజర్ బాలనాగు, చీఫ్ మేనేజర్ విజయ్ సింగ్,బ్రాంచ్ మేనేజర్ పి.అశోక్ కుమార్,సుద్దాల ఉపసర్పంచ్ వెంకటేష్‌తోపాటు బ్యాంకు ఖాతాదారులు,పలువురు పాల్గొన్నారు.

# ఆ తరం వెళ్లిపోతోంది

దెబ్బలు వడ్డిస్తే - వాడికి మరో పది దెబ్బలు ఇంట్లో వడ్డించిన తరం. వీధి నాటకాలను, తోలు బొమ్మలాటలను, బుర్రకథలను ఆస్వాదించిన తరం. సెన్సార్ అవసరం లేని సందేశాత్మక నలుపు-తెలుపు సినిమాలు చూసిన తరం. ఇంటిముంగిటిని ముగ్గులతో అలంకరించిన తరం. పనిమనుషులతో, యోగాలతో, జిమ్ లతో పని లేకుండా, బండెడు చాకిరీ చేసుకుంటూ, చెమటను చిందించి వందేళ్లు బతికిన తరం.

**బంధాలకు, బంధుత్వాలకు విలువనిచ్చిన తరం.**

ఆస్తులకన్నా, ఆప్యాయతలకు, అనుబంధాలకు ప్రాముఖ్యతనిచ్చిన తరం. ఉమ్మడికుటుంబాలుగా ఆనందంగా జీవించిన తరం. భేదాభిప్రాయాలున్నా అందర్నీ కలుపుకుని వెళ్ళగలిగిన తరం. వ్యాపారంలో కల్తీకి చోటివ్వని తరం. ఇతరుల మేలు కోరుకున్న తరం. నీతి నిజాయితీలతో మోసాలు చెయ్యకుండా బతికిన తరం. రాళ్లు తిన్నా అరిగించుకోగలిగిన తరం. కార్పొరేట్ హాస్పిటల్స్ లేకున్నా ఆరోగ్యంగా జీవించిన తరం. హార్ట్ ఎటాక్, క్యాన్సర్ ల గురించి తెలియని తరం. బీపీలు, షుగర్ లను దరిచేరనీయని తరం.

**లాంతర్లతో జీవితంలో వెలుగులు నింపుకున్న తరం.**

కష్టాల్ని ధైర్యంగా ఎదుర్కొన్న తరం. ఎంత ఉన్నా ఇంకా ఇంకా కావాలనే దురాశ లేకుండా ఆనందంగా జీవించిన తరం. ఆడంబరాలకు దూరంగా ఉన్న తరం.

**పోస్ట్ కార్డులపై సంభాషణలు జరిపిన తరం**

త్యాగాలతో పిల్లల భవిష్యత్ కు పునాదులు వేసిన తరం. కులమతాలకు అతీతంగా సోదరభావంతో బతికిన తరం. అలాంటి తరంలోని అపురూపమైన వ్యక్తులు నేడు ఒక్కొక్కరుగా మనల్ని విడిచి వెళ్లిపోతున్నారు. వారిని కోల్పోతుంటే సర్వం కోల్పోతున్నట్టుగా అనిపిస్తుంది. వెళ్లిపోతున్న ఆ తరం వాళ్ల నుండి ఈ తరం ఏమీ నేర్చుకోకపోతే - భవిష్యత్తు అంధకారమే.





# ఆల్ఫోర్స్ లో అలరించిన అలోహ వీడ్కోలు వేడుకలు

## - ప్రతిభ తోనే ప్రత్యేక గుర్తింపు

## - ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి

**సుల్తానాబాద్,మార్చి 11(జనంసాక్షి) :**



ఏ రంగంలోనైనా ప్రతిభతోనే ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో బుధవారం పదవ తరగతి విద్యార్థులకు హలో పేరిట నిర్వహించిన వీడ్కోలు వేడుక అలరించింది. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి పరీక్షలను అద్భుతంగా రాసి ఉత్తమమైన ఫలితాలను తీసుకురావాల్సిందిగా కోరారు మరియు గత సంవత్సరం సాధించినటువంటి 589 మార్కులను గుర్తుచేస్తూ ఈ సంవత్సరం కూడా ఆ మార్కులను అధిగమించి 590 పైగా సాధించి రాష్ట్రంలో అత్యుత్తమ ర్యాంక్ సాధించాలని విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడారు. అదేవిధంగా విద్యార్థులు భవిష్యత్తులో మంచి క్రమశిక్షణతో అత్యుత్తమ విద్యను అభ్యసించి ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని ఈ సందర్భంగా ఆశీర్వదించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి సాంస్కృత కార్యక్రమాలు అల్లరించాయి. కార్యక్రమంలో భాగంగా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి పదవ తరగతికి బోధించినటువంటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను మెమొంటోలు ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ఇంద్ర మహిళా శక్తి క్యాంటిన్ ప్రారంభించిన ఎమ్మెల్యే

**గోదావరిఖని, జనంసాక్షి :**

రామగుండం నియోజకవర్గంలోని గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో రోగులు, వారి బంధువులకు తక్కువ ధరలో నాణ్యమైన ఆహారం అందించేందుకు ఏర్పాటు చేసిన ఇంద్ర మహిళా శక్తి క్యాంటిన్ ను ఎమ్మెల్యే ఎం. రాజ్ ఠాకూర్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే పేద, మధ్యతరగతి ప్రజలకు పరిశుభ్రమైన, తక్కువ ధరలో భోజనం అందించేందుకు ఈ క్యాంటిన్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. మహిళా సంఘాల ద్వారా నిర్వహించబడే ఈ క్యాంటిన్ మహిళల ఆర్థిక స్వావలంబనకు కూడా దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం మహిళల సాధికారతకు ప్రాధాన్యత ఇస్తూ, మహిళా సంఘాలకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆసుపత్రి అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు ప్రజలు పాల్గొన్నారు.





# ఘనంగా పోచమ్మ బోనాల జాతర

**సుల్తానాబాద్,మార్చి 11(జనంసాక్షి) :**

మున్సిపల్ పరిధిలోని మూడో వార్డు కౌన్సిలర్ కందునూరి సమతా కుమార్ ఆధ్వర్యంలో బుధవారం పోచమ్మ తల్లి బోనాల జాతర అంగరంగ వైభవంగా నిర్వహించారు. పోచమ్మ తల్లి బోనాల జాతరకు పెద్ద ఎత్తున మహిళలు హాజరై అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మూడవ వార్డు కౌన్సిలర్ కందునూరి సమత కుమార్ తో పాటు మహిళలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలి

**యైటింక్లయిన్ కాలనీ మార్చి 11 (జనంసాక్షి) :**



కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని పెద్దపల్లి జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఇరికి మహేష్ అన్నారు. అమెరికా, ఇజ్రాయిల్ కలిసి ఇరాన్‌పై యుద్ధం చేస్తూ ప్రపంచంలోని ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలను పెంచి ప్రజలపై పెనుభారం మోపిందన్నారు. వంటగ్యాస్ ధరను భారీగా పెంచడాన్ని త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన చేపడుతారని తెలిపారు. గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ ధరను 60 రూపాయలు. కమర్షియల్ సిలిండర్ ధరను 115 రూపాయలు పెంచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే నిత్యవసర ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయని, ఇప్పుడు గ్యాస్ ధరలు పెంచడం పేద మధ్యతరగతి కుటుంబాల జీవనాన్ని చిన్న భిన్నం చేయడమేనన్నారు. రామగుండం నియోజక వర్గ శాసన సభ్యుడు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ ఆధ్వర్యంలో గ్యాస్ ధరలు తగ్గించేలా పెద్ద ఎత్తున పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారని తెలిపారు.

# చదువుతోనే బంగారు భవిష్యత్

- విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా చదువాలి
- పదిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి
- గుడిపాటి సరిత జయపాల్ రెడ్డిల సేవాగుణం అభినందనీయం
- మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్

**హుజూరాబాద్, మార్చి 11 (జనంసాక్షి) :**



చదువుతోనే బంగారు భవిష్యత్ ఉంటుందని, విద్యార్థులు పరీక్షలంటే భయపడకుండా ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలని మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ అన్నారు. బుధవారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వాహకులు, సింగాపూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ గుడిపాటి సరిత జయపాల్ రెడ్డిలు పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులను అందజేశారు. వీటితో పాటు పరీక్షల సమయంలో విద్యార్థుల రవాణా ఖర్చుల కోసం ఒక్కో విద్యార్థికి రూ.700ల చొప్పున నగదు అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ మాట్లాడుతూ ...పరీక్షల సమయంలో భయంతో కాకుండా ఏకాగ్రతతో చదివితే పరీక్షలను సులభంగా రాయవచ్చని అన్నారు. ఉపాధ్యాయులు బోధించిన ప్రతీ అంశాన్ని శ్రద్ధగా అర్థం చేసుకొని ప్రశాంతంగా పరీక్షలు రాయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల కోసం పరీక్ష ప్యాడ్లు, సామాగ్రి అందించడానికి ముందుకు వచ్చిన గుడిపాటి సరిత జయపాల్ రెడ్డిల సేవాగుణం అభినందనీయమన్నారు. ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ ప్రహసిత్ విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కల్పించారు. అనవసరమైన ఆలోచనలు చేయకుండా ఏకాగ్రతతో ప్రణాళిక బద్ధంగా చదువుకొ వాలన్నారు. ఏదైనా సందేహం ఉంటే ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. చదువుతోనే బంగారు భవిష్యత్ ఉంటుందని, భయంతో రాయడం వల్ల మార్కులు తక్కువగా వస్తాయని, భయం వీడి పరీక్షలు రాసి చూడు మంచి మార్కులు వస్తాయని అన్నారు.

**చదువుకు పేదరికం అడ్డు కాదు: గుడిపాటి సరిత జయపాల్ రెడ్డి**

ప్రణాళిక బద్ధంగా పదో తరగతి విద్యార్థులు పరీక్షలకు సిద్ధం కావాలని, ఉపాధ్యాయుల సహాయ సహకారాలు తీసుకోవాలని గుడిపాటి సరిత జయపాల్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. చదువుకు పేదరికం అడ్డు కాదని కష్టపడి చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, చదువుకున్న పాఠశాలలకు గొప్ప పేరు తీసుకురావాలని కోరారు. ప్రతి సంవత్సరం పదో తరగతి పరీక్షల సమయంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు తనవంతు సాయంగా పరీక్ష ప్యాడ్లు, సామాగ్రిని అందిస్తున్నానని తెలిపారు. దేవుడు ఇచ్చిన దాంట్లో విద్యార్థుల చదువుకు సహాయం చేయడం ద్వారా కలిగే ఆత్మ సంతృప్తి అపారమైందని సరిత జయపాల్ రెడ్డి అన్నారు. పదో తరగతి పరీక్షలు రాబోయే విద్యార్థులు ఎలా ఎలాంటి మానసిక ఒత్తిడికి లోను కాకుండా కాకుండా మనోధైర్యంతో పరీక్షలు రాయబోయే విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిడికి లోను కాకుండా మనోధైర్యంతో పరీక్షలు రాయాలని ఆకాంక్షిస్తూ ఆలా బెస్ట్ తెలిపారు. అనంతరం ముఖ్య అతిథులుగా పాల్గొన్న సైకాలజిస్ట్ డాక్టర్ ప్రహసిత్, వైద్య నిపుణులు గోపు రవీందర్రెడ్డిలను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ఖాలీక్ హుస్సేన్, సభాధ్యక్షులు బొరగాల తిరుమల, డీఎం శోభారాణి, ఉపాధ్యాయులు సమ్మిరెడ్డి, అనురాధ, ఖైరున్నీసా, ప్రదీప్, చెల్మల సంజీవరెడ్డి, పరాంకుశం వెంకటేశ్వర స్వామి, చిరంజీవి, విశ్రాంత ఉపాధ్యాయులు పల్కల ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాలకన్న అన్నదానం మిన్న!!

## - మాజీ జెడ్పిటిసి ఐల రమేష్

సుల్తానాబాద్,మార్చి 11(జనంసాక్షి) :

అన్ని దానాల కంటే అన్నదానం ఎంతో గొప్పదని సుల్తానాబాద్ మండల మాజీ జడ్పిటిసి, మాజీ ఎంపీపీ అయిల రమేష్ అన్నారు. సుల్తానాబాద్ పట్టణానికి చెందిన కందుకూరి పద్మ- ప్రకాశ్ రావు కుమారుడు కందుకూరి సాయినిఖిల్-అఖిల 3వ వివాహ వార్షికోత్సవమును పురస్కరించుకొని బుధవారం స్థానిక మానసిక వికలాంగుల కేంద్రంలోని వికలాంగులకు అన్నదానం పండ్ల పంపిణీ కార్యక్రమం చేశారు. జానీ మియా అనే వికలాంగుడికి వాకర్ ను పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అయిల రమేష్ మాట్లాడుతూ, పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాల సందర్భంగా హంగులు, ఆర్భాటాలకు పోకుండా పేదలకు, మానసిక వికలాంగులకు అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. ఇలాంటి సేవాభావాన్ని అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో కందుకూరి ప్రకాష్ రావు, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్,అమిరిశెట్టి తిరుపతి,కుమార్ కిషోర్,యేల్ల రాజు,నోముల శ్రీనివాస్ రెడ్డి, పేగడ పరుశురాములు,పూసాల రామకృష్ణ,ఏర్రోజు వేణు, యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షుడు తుమ్మ రాజ్‌కుమార్,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

